ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శనివారం | 31 అక్టోబరు, 2026 | పేజీలు :08

కేంద్రం నిధులిస్తలేదని తప్పుడు ప్రచారం...

మెదక్ ఎంపి రఘునందన్‌రావు



ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్: కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి నిధులిస్తలేదని కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తుందని మెదక్ ఎంపి మాదవనేని రఘునందన్‌రావు అన్నారు. శుక్రవారం ప్రధానమంత్రి నరేంద్రమోదీగుజరాత్ లోని బనస్కాంతలో జరిగిన సమావేశంలో 24వ విడత పిఎం కిసాన్ నిధుల విడుదలను ఎంపి , సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల గ్రామంలోని రైతు వేదికలో అధికారులు,ప్రజాప్రతినిధులతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 23 విడుతలలో సిద్దిపేట అర్బన్ మండలంలోనిపొన్నాల గ్రామానికి 544 మంది రైతులకు 7.5కోట్ల రూపాయలు ఇచ్చిందని,అలాగే సిద్దిపేట జిల్లాలోని 1,24,067 మంది రైతులకు 655కోట్లు తెలంగాణ రాష్ట్రంలోని 30,32,497 మంది రైతులకు 15,208 వేల కోట్ల రూపాయలు పిఎం కిసాన్ నిధి క్రింద కేంద్ర ప్రభుత్వం రైతులకు చెల్లించిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి స్వరూపరాణి, శ్రీనాథ్,పొన్నాల సర్పంచ్ వెంకట య్య,ఉపసర్పంచ్ సృజన సంపత్,అధికారులు,ప్రజాప్రతినిధులు,రైతులుపాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది

రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



ప్రజాపక్షం/భూపాలపల్లి/రేగొండ : రెండవ యాదాద్రిగా పేరు గాంచిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కోటంచ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర ఐటీ, ప రిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అధికారులకు సూచించా రు. ఆలయ అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టి, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. శుక్రవారం భూపాలపల్లి నియోజక వర్గం రేగొండ మం డలంలోని కోటంచ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శ ర్మతో కలిసి మంత్రి సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూ జలు నిర్వహించారు. వేదమంత్రోచ్ఛారణల మధ్య మంత్రికి వేదాశీర్వచనం అందించి తీర్థప్రసాదాలు, శేషవస్త్రం, స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. అనంతరం ఆలయ పరిసరాల్లో నూతనంగా నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్‌ను మంత్రి పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతి, నిర్వహణ, భక్తులకు అందుబాటులోకి రానున్న సౌకర్యాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఆలయాల అభివృద్ధికి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాబోయే రోజుల్లో ఇంకా ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. కోరికలు తీర్చే కొంగుబంగారమైన కొడవటంచ లక్ష్మీ నరసింహ స్వామి మహిమగల దేవుడని అన్నారు. ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని, పారిశుద్ధ్యం, తాగునీరు తదితర సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పి సిరిశెట్టి సంకీర్త్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి , ఆలయ కమి టీ చైర్మన్ సంపత్‌రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజా బాబు, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



పొగాకు వినియోగంపై ఉక్కుపాదం మోపాలి



ప్రజాపక్షం/జనగామ : పొగాకు వినియోగంపై ఉక్కుపాదం మోపాలని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అన్నారు. పోగాకు రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ బెన్షాలోమ్, డిసిపి రాజమహేంద్రనాయక్‌తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా టొబాకో ప్రీయాత్ క్యాంపేయిన్ 2026 అమలు, శాఖల వారిగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, నిర్దేశిత లక్ష్యాల సాధనపై జిల్లా స్థాయిలో సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ పాఠశాలలు, కళాశాలల్లో పోగాకు ఉత్పత్తుల దుష్ప్రభావలపై పోస్టర్లు రూపొందించి విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేసే వారిపై నిబంధనల ప్రకారం జరిమానాలు విధించాలని, పొగాకు ఉత్పత్తుల చట్టం 2019,2003 నిబంధనల ప్రకారం విద్యా సంస్థల పరిసరాల్లో పొగాకు విక్రయాలు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సమావేశంలో డిఎంహెచ్ఒ వాణిశ్రీ, ప్రోగ్రామ్ అధికారి మల్లిఖార్జున్ రావు, మున్సిపల్ కమీషనర్ రాజశేఖర్‌రెడ్డి, డిఐఇఒ జితేందర్‌రెడ్డి, బిసి సంక్షేమ శాఖ అధికారి నరసింహారావు, ఎసిపి భీంశర్మతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

పుట్టబోయే ప్రతి బిడ్డకు హెచ్ఐవి రహిత జీవితాన్ని అందించాలి

పుట్టబోయే ప్రతి బిడ్డకు హెచ్ఐవి రహిత జీవితాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అన్నారు. గర్భిణి స్త్రీలు తప్పనిసరిగా హెచ్ఐవి పరీక్షలు నిర్వహించాలని, ఎయిడ్స్ సురక్షణ ప్లస్ కార్యక్రమం ద్వారా విస్తృత అవగాహన కల్పించాలని, ఎయిడ్స్ నియంత్రణలో భాగంగా జిల్లాను సురక్ష జిల్లాగా తీర్చిదిద్దాలన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మిని కాన్ఫరెన్స్ కార్యాలయంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సన్మాన్‌సుమారోహ్, ఈవిటిఎస్ క్లినికల్ అడిట్ కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా మాట్లాడుతూ హెచ్ఐవి, ఎయిడ్స్ నివారణ, గర్భిణి స్త్రీలకు నిర్వహిస్తున్న పరీక్షలు, చికిత్సా విధానాలు, తల్లి నుండి బిడ్డకు హెచ్ఐవి వ్యాప్తిని అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై నిశితంగా సమీక్షించారు. నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ప్రోగ్రామ్ నిర్దేశించిన 959595 లక్ష్యాల సాధనకు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. అనంతరం ఎయిడ్స్ నియంత్రణలో జిల్లాకు సురక్ష జిల్లాగా తీర్చిదిద్దిన క్రమంలో వైద్యాధికారులను కలెక్టర్ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ, ప్రోగ్రామ్ అధికారి మల్లికార్జున్‌రావుతో పాటు ఇతర వైద్యాధికారులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

హనుమకొండ కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

సిహెచ్ సి,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



ప్రజాపక్షం/కమలాపూర్ : ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు మెరుగైన నాణ్యమైన వైద్య సేవలను అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి వైద్యులు, సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని సిహెచ్సి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్‌లోకి ప్రతిరోజు ఎంతమంది ఒపి సేవల నిమిత్తం వస్తుంటారని, పేషెంట్ల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారా అని వైద్యులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలోని మేల్, ఫిమేల్ వార్డులను, ఒపి నమోదును కలెక్టర్ పరిశీలించారు. టీకాల గది, మెడికల్ రికార్డు విభాగం, మెడికల్ స్టోర్‌ను తనిఖీ చేశారు. ఆసుపత్రిలో వైద్యులు సిబ్బంది హాజరు వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకుని రిజిస్టర్‌ను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ... రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించే విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వైద్యులు, సిబ్బందికి సూచించారు. వైద్య సేవలపై ప్రజల్లో నమ్మకం పెంచే విధంగా వైద్యులు, సిబ్బంది బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు. వైద్య సేవల నిమిత్తం వచ్చే రోగులకు ఆరోగ్య కేంద్రంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలన్నారు. పేషంట్లకు అవసరమైన అన్ని సదుపాయాలు ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.మందుల నిర్వహణ సరిగ్గా ఉండాలన్నారు.

మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి



బాలికల గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్‌గురుకుల విద్యార్థినులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం గూడూరు పరిధిలో ఉన్న మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంటగదిలో మధ్యాహ్న భోజనానికి చేసిన వంటలను,భోజన పదార్థాల నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు. బియ్యం, కూరగాయలు, ఇతర నిత్యవసరాల నాణ్యతను తనిఖీ చేశారు. అదేవిధంగా విద్యార్థినుల డార్మెట్రీ గదులను, వాష్ రూమ్స్‌ను పరిశీలించారు. విద్యార్థినులకు అందుబాటులో ఉన్న పుస్తకాలను పరిశీలించి వాటి గురించిన వివరాలను ప్రిన్సిపల్‌ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ... హాస్టల్‌లో పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలన్నారు. వంటగది, భోజనశాల, డార్మెట్రీ, టాయిలెట్స్ నిర్వహణ మెరుగ్గా ఉండాలని, పరిశుభ్రత ఉండేలా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలన్నారు. దోమలు రాకుండా మెష్ లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.

మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడుగా ఆదినారాయణ

ప్రజాపక్షం/పాలకుర్తి : పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడి గా మండలం లోని గూడూరు గ్రామానికి చెందిన గుగ్గిళ్ళ ఆదినారాయణ ను నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండ లంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం తన వంతు కృషి చేస్తానని ఆయన చెప్పారు. నా నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి, బ్లాక్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

పోటీలకు ఎంపికైన జాఫర్గడ్ మోడల్ స్కూల్ విద్యార్థులు



ప్రజాపక్షం/జాఫర్‌గడ్: ఈ నెల 8వ తేదీన జనగామ జిల్లా కేంద్రంలోని ప్రిస్టైన్ కాలేజ్ గ్రౌండ్ లో నిర్వహించిన జిల్లాస్థాయి జూనియర్ సాఫ్ట్ బాల్ సెలక్షన్స్ లో జాఫర్గడ్ మోడల్ స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. జాఫర్గడ్ మోడల్ స్కూల్ కు చెందిన బైపీసీ మొదటి సంవత్సరం విద్యార్థినులు 1.రిషిత, 2.నికిత మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికయ్యారని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.శ్రీకాంత్ తెలిపారు. వీరిద్దరూ వచ్చే నెల 1, 2 మరియు 3 తేదీలలో నిర్మల్ జిల్లా కేంద్రంలో జరగబోయే రాష్ట్రస్థాయి జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలలో జనగామ జిల్లా తరపున పాల్గొననున్నారు. విద్యా ర్థులు రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.శ్రీకాంత్, పీఈటీలు బి.రాజు, ఏ.శ్రీనాథ్, ఉపాధ్యా యులు విద్యార్థినులను అభినందించారు.

కడారి యాదగిరికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య



ప్రజాపక్షం/జఫర్‌గడ్: జఫర్‌గడ్ మండలం తిడుగు గ్రామానికి చెందిన రైతుబంధు సమితి కోఆర్డినేటర్ కడారి శంకర్ తండ్రి కడారి యాదగిరి నిన్న అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం రోజు నిర్వహించిన అంత్యక్రియల కార్యక్రమానికి తెలంగాణ తొలి ఉప ముఖ్యమంత్రి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య హాజరయ్యారు. కడారి యాదగిరి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కడారి శంకర్ తో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజే శారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయ కులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మండల బిజెపిఎం అధ్యక్షునిగా అన్వేష్ నియామకం



ప్రజాపక్షం/దేవరుప్పుల: బిజెపిఎం మం డల అధ్యక్ష నిగా మూడ అన్వేష్ నాయక్ నియమితులయ్యారు.


హసన్‌పర్తి పిఎస్‌ను సందర్శించిన డిసిపి,ఎసిపి



ప్రజాపక్షం/హసన్‌పర్తి : వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని హసన్‌పర్తి పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీలలో భాగంగా సెంట్రల్ జోన్ డీసీపీ దారా కవిత శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్‌కు చేరుకున్న డీసీపీ పోలీసు సిబ్బంది ఘనంగా గౌరవ వందనం సమ ర్పించారు. ఈ తనిఖీలలో డీసీపీ వెంట కాజీపేట డివిజన్ ఏసీపీ పింగిలి ప్రశాంత్ రెడ్డి హసన్‌పర్తి ఇన్స్‌పెక్టర్ ఏ. మహేందర్ పాల్గొన్నారు.వార్షిక తనిఖీలలో భాగంగా డీసీపీ పోలీస్ స్టేషన్‌లోని పలు విభాగాలను క్షుణ్ణంగా పరి శీలించారు. ముఖ్యంగా స్టేషన్‌కు సంబంధించిన రికార్డు లను, అలాగే సన్నిహిత వర్టికల్ కానిస్టేబుల్ గీత, కోమల, రైటర్ వర్టికల్ సుమన్, పూర్ణాచారి, సైబర్ క్రైమ్ వర్టికల్ రాజ్ కుమార్,టిక్ టీమ్ వర్టికల్ సోమన్నల పనితీరును ఆమె ప్రత్యక్షంగా తనిఖీ చేశారు. సాంకేతికతను జోడించి నేరాల నియంత్రణలో టిక్ టీమ్, సైబర్ క్రైమ్ విభాగాలు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.ఇ టీవల హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి కేసును సమర్థవంతంగా దొరకబట్టి, నిందితులను పట్టుకో వడంలో కీలక పాత్ర పోషించిన క్రైమ్ పార్టీ కానిస్టేబుళ్లు తిరుపతి, వెంకటస్వామి,బావు సింగ్ లను డీసీపీ దారా కవిత ప్రత్యేకంగా అభినందించారు. వారి ప్రతిభను కొని యాడుతూ,భవిష్యత్తులోనూ ఇదే తరహా అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ వార్షిక తనిఖీ కార్యక్ర మంలో హసన్‌పర్తి ఎఎస్ఐ ఆర్. మల్లికార్జున్, హెడ్ కానిస్టే బుళ్లు డి. యాదగిరి, బి. లక్ష్మణ్, ఆర్. శంకర్, బి. మంజుల, క్రైమ్ పార్టీ సిబ్బంది స్టేషన్ సిబ్బంది పూర్తిగా పాల్గొన్నారు.

భూసేకరణను పూర్తి చేయడంలో రైతులు సహకరించాలి

కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



ప్రజాపక్షం/హనుమకొండ : ఎన్ హెచ్ 163జి పరకాల పరిధిలో మిగిలి ఉన్న భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయ డానికి రైతులు సహకరించాలని హనుమకొండ కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు.శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో 163జి జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి జాతీయ రహదారులు, రెవెన్యూ శాఖల అధికారులతో కలిసి భూసే కరణ ప్రక్రియలో పెండింగ్‌లో ఉన్న దామెర, శాయంపేట, పరకాల మండలాల పరిధిలో ఉన్న పలు గ్రామాల రైతు లతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావే శంలో కలెక్టర్ మాట్లాడుతూ... గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే నిర్మాణానికి రైతులు సహకరించాలని తెలిపారు. భూసేకర ణలో భాగంగా భూములిచ్చిన రైతులకు పరిహారాన్ని త్వరగా ఇచ్చే విధంగా చర్యలు చేపడతామన్నారు. ఈ సమావేశంలో నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా వరంగల్ ప్రాజెక్టు డైరెక్టర్ భరద్వాజ్, మేనేజర్ లింగయ్య, పరకాల ఆర్డీవో డీఎస్. వెంకన్న, శాయంపేట, దామెర,పరకాల తహసీల్దార్లు ప్రవీణ్ కుమార్, జ్యోతి వర లక్ష్మి దేవి , విజయలక్ష్మి , భూసేకరణ విభాగం సూపరిం టెండెంట్ జగత్ సింగ్, తదితరులతో పాటు పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

అభివృద్ధి నమూనా దేశవ్యాప్తంగా ఆదర్శం కావాలి

మాజీ మంత్రి డాక్టర్ జి. చిన్నారెడ్డి



ప్రజాపక్షం/భీమదేవరపల్లి : ములుకనూరు సహకార సంఘం అభివృద్ధి నమూనా దేశవ్యాప్తంగా ఆదర్శం కావా లని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ గ్రామీణాభివృద్ధి, పంచా యతీరాజ్ శాఖ మంత్రి డాక్టర్ జి. చిన్నారెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన ములుకనూరు సహకార గ్రామీణ పర పతి, మార్కెటింగ్ సంఘాన్ని సందర్శించారు. సహకార రంగంలో ములుకనూరు సంఘం సాధించిన అభివృద్ధి, రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న కార్యక్రమాలు, సంఘం విజయవంతమైన పనితీరును ప్రత్యక్షంగా తెలుసు కునేందుకు ఆయన ఈ పర్యటన చేపట్టారు. ఆయనతో పాటు తెలుగు ప్రొఫెసర్ డాక్టర్ గంటా జలంధర్ రెడ్డి, రొండ్ల సందీప్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సంఘం అధి కారులు ప్రత్యేకంగా ప్రస్థానం, రైతుల అభ్యున్నతి కోసం చేపడుతున్న వివిధ కార్యక్రమాలు, వ్యవసాయ రంగానికి అందిస్తున్న సేవలు, ఆధునికీకరణ చర్యలు తదితర అంశా లను వివరించారు. అనంతరం ఆయన సంఘంలోని వివిధ ప్రాసెసింగ్ యూనిట్లు, వ్యవసాయ ఉత్పత్తుల ప్రాసెసింగ్ సదుపాయాలను సందర్శించి వాటి పనితీరును పరిశీలిం చారు.ప్రస్తుత సంఘం అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి 18 గ్రామాల రైతు కుటుంబాల సంక్షేమం కోసం ఎంతో బాధ్యతతో, అంకితభావంతో సంఘాన్ని ముందుకు నడిపి స్తున్న తీరు అభినందనీయమని పేర్కొన్నారు.ములుక నూరు తరహా సహకార సంస్థలు తెలంగాణలోని ప్రతి ప్రాంతంలోనే కాకుండా, దేశంలోని ప్రతి మూలలోనూ ఏర్పడాలని ఆయన ఆకాంక్షించారు. రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపాలంటే బలమైన, సమర్థవంత మైన సహకార వ్యవస్థలు అవసరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం జనరల్ మేనేజర్ ఎం. రాంరెడ్డి, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

రామప్పలో వేలం పాటలకు బ్రేక్

పంచాయతీ పాలకవర్గం, దేవాదాయ శాఖ మధ్య వాగ్వివాదం

రంగప్రవేశం చేసిన రెవెన్యూ, పోలీస్ అధికారులు

తాత్కాలికంగా వాయిదా వేసిన అధికారులు



ప్రజాపక్షం/వెంకటాపూర్ : మండలం పాలంపేట గ్రామం లోని రామప్ప దేవాలయం వద్ద శుక్రవారం నిర్వహించ నున్న కొబ్బరికాయలు, లడ్డు, పులిహోర వంటి ప్రసాదాల వేలం పాటలు వాయిదా పడ్డాయి.రామప్ప ఆలయ పరిస రాల్లోని దుకాణ సముదాయాలు, పార్కింగ్ ప్రదేశాల వేలం పాటలతో పాటు కొబ్బరికాయలు, లడ్డు, పులిహోర వంటి ఇతర వేలం పాటల నిర్వహణపై పాలంపేట పంచాయతీ పాలకవర్గం మరియు దేవాదాయ శాఖకు మధ్య గత కొంతకాలంగా భిన్నాభి ప్రాయాలు కొనసాగుతున్నాయి. ఆదాయంలో వాటా, నిర్వహణ బాధ్యతల విషయంలో ఇరు వర్గాల మధ్య మాటామాటా పెరిగటంతో వేలం పాట వేదిక వద్దే ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా వేలం పాటను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చల్లగొండ రాజు, ఉప సర్పంచ్ చింతం ప్రకాష్, దేవదాయ శాఖ ఇన్ స్పెక్టర్ అనిల్ కుమార్,ఆలయ కార్య నిర్వాహణాధికారిఈమ్మడి భాస్కర్ తోపాటు దేవాదాయ శాఖ సిబ్బంది, పాలంపేట గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు, పలువురు పాల్గొన్నారు.

మండల సమన్వయ సమీక్ష సమావేశం

హాజరైన జెడ్‌పి,అడిషనల్ కలెక్టర్ శేషాద్రి



ప్రజాపక్షం /నడికూడ : నడికూడ మండలంలోని ఎంపీడీవో కార్యా లయంలో ఎంపీడీవో రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించగా జడ్పీ సీఈఓ,అడిషనల్ కలెక్టర్ శేషాద్రి ముఖ్య అతిథిగా పాల్గొని మండల సమన్వయ సమీక్ష సమావేశం నిర్వహించారు.పలు శాఖల అధికా రులు పాల్గొనగా వారు మాట్లాడుతూ పౌరసరఫరాల శాఖ సూతన ఆహార భద్రత కార్డులు అందజేస్తున్నామని తెలిపారు.వరికోల్ లో గౌడ్ సంఘంలో కొత్త మెంబర్షిప్ 24 మందికి ఇచ్చామని కంఠాత్మ కూర్ లో 25 మందికి ఎంక్వయిరీలో అనంతరం ఇస్తామని,చని పోతే ఎక్స్గేషియా ఐదు లక్షలు వస్తాయని టెంపరరీగా అయితే పది వేలు వస్తాయని కొత్తగా గౌడ పెన్షన్ కావాలంటే మెంబర్షిప్ ఉంటే మేము సర్టిపై చేసి పంపిస్తామని, గుడుంబా నిర్మూలన కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, డ్రగ్స్ గంజాయి వాటిపైన అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ప్రజలకు కూడా అవగాహన కార్య క్రమం నిర్వహిస్తున్నమని ఎక్సైజ్ ఎస్సై రోక్ జాహ తెలిపారు.ఎంపీఓ మాట్లాడుతూ గ్రామాలలో అభివృద్ధికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నా మని,గ్రామాల కార్యదర్శులు అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు,కార్యదర్శులు పాల్గొన్నారు.

ఓటరు నమోదుపై మాజీ ఎంపి ప్రత్యేక దృష్టి



ప్రజాపక్షం/కాజీపేట : వరంగల్ నగరంలో మాజీ ఎంపీ బి. వినోద్ కుమార్ విస్తృతంగా పర్యటిస్తూ, రాబోయే వరంగల్–ఖమ్మం–న ల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు.ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ విజయ్ భాస్కర్, గణేష్, యాదగిరి, రమేష్, నర్లగిరి రమే ష్‌తో పాటు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కలిసి కాజీపేట రైల్వే స్టేషన్‌ను సందర్శించారు.అక్కడ స్టేషన్ మేనేజర్ శ్రీ ఏ. రవీందర్ గారిని, రైల్వే సిబ్బందిని మర్యాదపూర్వకంగా కలిసి, అర్హులైన పట్టభ ద్రులు రాబోయే వరంగల్–ఖమ్మం–నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం తమ ఓటును నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పట్టభద్రుల ఓటరు నమోదు ప్రాముఖ్య తను వివరించి, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకు నేలా అవగాహన కల్పించారు.

ఆత్మకూరు పిఎసిఎస్ చైర్ పర్సన్‌గా నాగేల్లి స్వప్న



ప్రజాపక్షం/ఆత్మకూరు : ఆత్మకూరు పిఎసిఎస్ చైర్ పర్సన్ నాగేల్లి స్వప్న ఆంధ్రయ్య, పాలకమండలి సభ్యులు శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూత నంగా బాధ్యతలు స్వీకరించిన చైర్‌పర్సన్ స్వప్న, కార్యవర్గ సభ్యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ...రైతుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని,సహకార సంఘాలు రైతులకు అండగా నిలుస్తూ వ్యవసాయ రంగ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు.నూతన కార్యవర్గ సభ్యులు రైతులకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచిం చారు.. ఈ సందర్భంగా ఆత్మకూరు రైతులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

"నేర రహిత వరంగల్ – డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం" : సిపి



ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ : వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది.ఇందులో భాగంగా శుక్రవారం తెల్లవారుజామున పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత, ఐపిఎస్, సెంట్రల్ జోన్ డిసిపి ధార కవిత ఆ ధ్వర్యంలో పోలీసు బృందాలు ఆటోనగర్, కరీమాబాద్, కాశిబుగ్గ, శంభునిపేట, శివనగర్, ఎల్.బి. నగర్ ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తుకు, సమాజ భద్రతకు తీవ్ర ముప్పు అని పేర్కొన్నారు. డ్రగ్స్ సరఫరా, వి క్రయాలు, అక్రమ రవాణాకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలో భాగంగా రౌడీషీటర్లు, పాత నేరస్థులు, డ్రగ్స్ కేసుల్లో ప్రమేయం ఉన్నవారు, అనుమానితులతో కలిపి మొత్తం 107 మందిని అదుపులోకి తీసుకొని డ్రగ్స్ పరీక్షలు చేయగా, వారిలో 29 మందికి పాజిటివ్ రిపోర్ట్ వచ్చింది, వీరిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని, తెలిపారు. అలాగే సరైన ధ్రువపత్రాలు, నంబర్ ప్లేట్లు లేని 17 ద్విచక్ర వాహనాలు, 2 కార్లు, 3 ఎలక్ట్రిక్ మోటార్ పంపులను నిబందనల ప్రకారం స్వాధీనం చేసుకున్నామని, అలాగే మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్‌లో మానవ ఆక్రమణ (పిఐటిఎ) యాక్ట్ చట్టం కింద ఒక కేసు నమోదు చేశామని తెలిపారు. ఇకనుండి ఇదేవిదమైన ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, డ్రగ్స్ వినియోగం, విక్రయాలు లేదా ఇతర నేరాలకు సంబంధించిన సమాచారం తెలిస్తే డయల్ 100 / 112కు లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని స్థానిక ప్రజలను కోరుతూ, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.సెంట్రల్ జోన్ డిసిపి ధార కవిత వరంగల్ ఇన్‌చార్జీ ఎ సిపి నరసింహారావు మట్టేవాడ, ఇంతేజార్ గంజ్, మిల్స్ కాలనీ, మడికొండ,ఐటి కోర్ఇన్స్‌పెక్టర్లు,పోలీసుసిబ్బందిపాల్గొన్నారు.

పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డిని కలిసిన బిఆర్ఎస్ నేతలు



ప్రజాపక్షం/నెక్కొండ: బిఆర్ఎస్ నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్సీఇన్‌చార్జి పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డిని హనుమకొండలోని ఆయన నివాసంలో నెక్కొండ మార్కెట్ మాజీ చైర్మన్ గుంటుక సోమయ్య, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్ సూరం రాజిరెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనతో ఆత్మీయంగా మాట్లాడి పరస్పర యోగక్షేమాలను తెలుసుకున్నారు.

బాలల అక్రమ రవాణా నిర్మూలన కోసం కృషి



ప్రజాపక్షం/ నర్సంపేట: బాలల అక్రమ రవాణా నిర్మూలనకోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని స్వయం కృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్ అన్నారు. నర్సంపేట పట్టణంలోని స్వయంకృషి సోషల్ వర్క్ ఆర్గనైజషన్ ఆధ్వర్యంలో ఎఫ్ఎంఎం సోషల్ సర్వీస్ సొసైటీ సహకారం తో స్థానిక విజ్ డమ్ హైస్కూల్ లో మానవ (బాలల) అక్రమ రవాణా నిర్మూలనపైన బాలబాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ రవాణ అనేది హేయమైన, ఘోరమైన చర్య అని, దీనిని సమాజంలోని ప్రతీ ఒక్కరు వ్యతిరేకించి దీని నిర్మూలన కొరకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా మహిళలు, ఆడపిల్లలే ఈ అక్రమ రవాణాకు గురి కావడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు, ఆడపిల్లలు అపరిచిత వ్యక్తులు పెట్టే ప్రలోభాలకు, మాయ మాటలకు, ఆకర్షణలకు లోను కాకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండి ఎవ్వరి మీద నైనా ఎలాంటి అనుమానం కలిగినా వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098, పోలీస్ 112 టోల్ ఫ్రీ నంబర్స్‌లలో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో విజ్ డమ్ పాఠశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్ సయ్యద్ జావిద్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, అకడామిక్ ఇంచార్జి నాజియా ఇక్బాల్, ఉపాధ్యాయ సిబ్బంది రవీందర్, బాల బాలికలు తదితరులు పాల్గొన్నారు.

రైతు సేవలో పాలకవర్గం నిబద్ధతగా పనిచేయాలి

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి



ప్రజాపక్షం/ఆత్మకూరు : సొసైటీ పాలకవర్గమంతా సమిష్టిగా పనిచేసి రైతులకు మెరుగైన సేవలు అందించాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని పెంచికలపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్, పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులకు సాగుకు అనువైన సమయంలో ఎరువులు, విత్తనాలు, రుణాలు అందించాలన్నారు. రైతులు సేంద్రియ ఎరువులు వినియోగించేలా ప్రోత్సహించాలన్నారు. సేంద్రియ పంటలకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉందన్నారు. రైతులకు ఆధునిక వ్యవసాయ యంత్రాలు, సబ్సిడీపై పాడి పశువులు, దాణా అందించేందుకు ప్రణాళికలు చేస్తున్నామన్నారు.ప్రతి రైతు కుటుంబానికి పాడి పశువులు అందించడం ద్వారా నెలవారీ ఆర్థిక భరోసా కలుగుతుందన్నారు. భవిష్యత్తులో సొసైటీల ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తామన్నారు. నానో యూరియా, డిఏపి వాడకంపై అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు.పెంచికలపేట సొసైటీ ఖాతాలో రూ.15 లక్షలు ఉన్నాయని, దీన్ని రైతు ఉత్పత్తిదారుల సంఘంగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. అధికారుల సలహాలు, సూచనలు తీసుకుని ముందుకు సాగాలన్నారు. అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం రైతు ఉత్పత్తిదారులకు సర్టిఫికెట్లను అందజేశారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రేవూరి జలంధర్‌రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి కమలాపురం రమేష్, కెసిటిసి ప్రిన్సిపాల్ నూనావత్ యాకుబ్, ఎఫ్‌పిఒ నరేష్, సర్పంచ్‌లు మరియమ్మ, నిరజ, మౌలా పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించడమే లక్ష్యం

జిల్లా కార్యదర్శి మండల వెంకన్న



ప్రజాపక్షం/గూడూరు; పాలకవర్గాల ప్రజావ్యతిరేక విధానాలపై తిప్పికొట్టేందుకు ప్రజా సమస్యల పరిష్కారానికై ఉద్యమ బాట పట్టడమే సరైన మార్గమని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మండల వెంకన్న స్పష్టం చేశారు.స్థానిక గూడూరు పార్టీ కార్యాలయంలో మండల కార్యదర్శి గజ్జి లింగన్న అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో పలువురు పార్టీలో చేరారు. లక్ష్మీపురం గ్రామానికి చెందిన ఎల ఉపేందర్ గోవిందపురం గ్రామానికి చెందిన వేముల యాకంతంలు జిల్లా కార్యదర్శి మండల వెంకన్న సమక్షంలో న్యూడెమోక్రసీ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా అహ్వానించారు. ఈసందర్భంగా మండల వెంకన్న మాట్లాడుతూ గతంలో పార్టీలో చురుగ్గా పనిచేసిన ఉపేందర్ యాకంతంలు వ్యక్తిగత పనులు వల్ల కొంత కాలం స్తబ్దతగా ఉన్నప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజాకంటక విధానాలను చూసి చలించి తిరిగి విప్లవోద్యమ బాట పట్టడం అభినందనీయమన్నారు. ప్రజా ఉద్యమాలే దేశానికి నిజమైన దిక్సూచి అని ప్రజా శ్రేయస్సు కోసం పోరాడే శక్తులు ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. అనంతరం నవంబర్ 1 నుంచి 9 తేదీ వరకు నిర్వహించనున్న అమరవీరుల సంస్మరణ సభలో ప్రజలు ప్రజాస్వామికవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ గూడూరు డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ సూర్యం జిల్లా నాయకులు పుల్లన్న శ్రీశైలం కోట్టెం అచ్చన్న కాడబోయిన నర్సయ్య కోట్టెం వజ్రయ్య తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగ పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాలి

ఎంఇఒ అనితదేవి



ప్రజాపక్షం/మరిపెడ: దివ్యాంగ పిల్లలలో దాగిఉన్న ప్రతిభను వెలికితీసి,వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ మరిపెడ మండల విద్యాధికారి గాదె అనితదేవి అన్నారు.మహాబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని భవిత సెంటర్‌లో శుక్రవారం దివ్యాంగ విద్యార్థులకు అండర్ 14,అండర్17 విభాగాలలో మండల స్థాయి క్రీడాపోటీలు నిర్వాహించారు.వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈ క్రీడాలలో ఉత్సహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిధిగా పాల్గొన్నా ఎంఇఒ అనితదేవి మాట్లడుతూ, దివ్యాంగ విద్యార్థులు శారీరక పరిమితులను అదిగమించి విద్యా,క్రీడలు తదితర రంగలలో రాణించేలా ప్రోత్సహించాలనీ అన్నారు.ఇతర పిల్లలతో సమానంగా చూస్తూ,ఎలాంటి వివక్ష చూపకుండా ప్రేమాభిమానలతో ఆదరించాలనీ అన్నారు.క్రీడలు మానసిక ఉల్లసంతో పాటు ఆత్మవిశ్వాసం,పట్టుదల,క్రమశిక్షణను పెంపోదిస్తాయాని అన్నారు.దివ్యాంగ విద్యార్థుల అభివృద్ధికి విద్యాశాఖ ఎల్లప్పుడు అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఎడ్యుకేటర్లు పి.చంద్రశేఖర్,సుజత,సిఆర్పిలు దోమల సత్యశ్రీనివాస్, హుస్సేన్,వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ కలెక్టర్ కార్యాలయాన్ని వెంటనే ప్రారంభించాలి



ప్రజాపక్షం/ వరంగల్: వరంగల్ పట్టణంలోని లేబర్ కాలనీ ప్రాంతంలో నిర్మించిన వరంగల్ నూతన కలెక్టరేట్ భవనాన్ని వెంటనే ప్రారంభించాలని సిపిఐ ఎంఎల్ గ్రేటర్ వరంగల్ కమిటి కార్యదర్శి రాచర్ల బాలరాజు డిమాండ్ చేశారు. నూతన కలెక్టరేట్ కార్యాలయం గేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ ను నూతన జిల్లాగా ఏర్పాటు చేసి నప్పటికీ వరంగల్ ప్రజలు హనుమకొండలో ఉన్న వరంగల్ కలెక్టర్ ఆఫీసుకి పోవాల్సి వస్తుందన్నారు. జిల్లాలోని నల్లబెల్లి, నెక్కొండ మండలాల్లోని సుదూర ప్రాంత గ్రామ ప్రజలు వారి కష్ట సుఖాలు చెప్పుకోవడానికి ఇప్పటికి కూడా హనుమకొండకే పోవడం జిల్లా ప్రజా ప్రతినిధులకు కనబడడం లేదా అని ప్రశ్నించారు. వరంగల్ జిల్లాను ఆరు నూతన జిల్లాలుగా చేసినా ఈ జిల్లాకు మాత్రం నూతన కలెక్టరేట్‌ను నిర్మాణం చేయకపోవడంతో వివిధ ప్రజాసంఘాల ఆందోళన ఫలితంగా లేబర్ కాలనీ ప్రాంతంలో నూతన కలెక్టర్ కార్యాలయాన్ని నిర్మించిందన్నారు. ఈ భవనం పూర్తి నిర్మాణం జరిగి అన్ని హంగులతో ఏర్పాటు చేసిశామని ప్రకటించినప్పటికి ఎందుకు ప్రారంభించడం లేదు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలకంటి రాజేందర్, మానవ హక్కుల వేదిక జిల్లా నాయకులు బండి కోటేశ్వరరావు, పిడివిస్‌యూ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్, నుద్దాల వీరన్న, బండి వెంకటేశ్వర్లు, చంద్ర మౌళి, చేరాలు, గద్దల ప్రభాకర్, ఎండి అక్బర్‌పాల్గొన్నారు.

ఎంఎల్‌సి ఓటరు నమోదుకు రెండవ రోజూ కొనసాగుతున్న బిజెపి ప్రచారం

ప్రజాపక్షం/నెక్కొండ: వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎంఎల్‌సి ఓటరు నమోదు కార్యక్రమం రెండవ రోజు కొనసాగింది. అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలని బిజెపి నాయకులు కోరారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో కీలకమని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పేర్లను నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

వర్షాభావాన్ని తట్టుకునేలా గ్రామాల్లో నీటి సంరక్షణ చర్యలు

ప్రజాపక్షం/ఖానాపురం: ఎలనినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్న నేపథ్యంలో నీటి పొదుపు, పశువులకు నీటి వసతి కల్పించే లక్ష్యంగా ఖానాపురం మండలంలో నీటి తొట్టెల నిర్మాణానికి చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా శుక్రవారం ఎంపిడిఓ అద్వైత ఆధ్వర్యంలో నాజితండా, బోటిమీది తండా, బుధరావుపేట గ్రామాల్లో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శుల సమక్షంలో స్థలాలను గుర్తించి మార్కింగ్ చేశారు. బోటిమీది తండాలో నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవంలో వివిజీ రామ్‌జి పథకం ప్రాముఖ్యత, గ్రామీణ అభివృద్ధిలో దాని పాత్రపై ప్రజలకు అవగాహన కల్పించారు. నాజితండాలో కూలీల సమీకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. వివిజీ రామ్‌జీ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా వర్షాభావ పరిస్థితులను ఎదుర్కోవడంతో పాటు గ్రామీణ కూలీలకు నిరంతరం ఉపాధి కల్పించవచ్చన్నారు. కూలీలకు వేతనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ అద్వైత, నాజితండా సర్పంచ్ మంజుల, బోటిమీది తండా సర్పంచ్ భానుప్రసాద్, బుధరావుపేట సర్పంచ్ రాణి గోపర్థన్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు సతీష్, బాలు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌కు టిజి ఎన్‌పిడిసిఎల్ సహాయక బృందాలు

ప్రజాపక్షం/హనుమకొండ : తుఫాన్ ప్రభావంతో విద్యుత్ వ్యవస్థ దెబ్బతిని తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అండగా నిలిచేందుకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం మానవీయ దృక్పథంతో ముందడుగు వేసింది. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేందుకు అవసరమైన సహకారం అందించాలని నిర్ణయించింది.ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ వ్యవస్థకు జరిగిన నష్టాన్ని, విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు అవసరమైన సహాయాన్ని ఎపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క దృష్టికి తీసుకువచ్చారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించిన అనంతరం ఆంధ్రప్రదేశ్‌కు విద్యుత్ సహాయక బృందాలను పంపించాలని భట్టి విక్రమార్క ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, టిజి ఎన్‌పిడిసిఎల్ సిఎండి



జితేష్ వి. పాటిల్, టిజి ఎన్‌పిడిసిఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డిలను ఆదేశించారు.ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు హనుమకొండలోని నక్కలగుట్ట ప్రధాన కార్యాలయం నుంచి టిజి ఎన్‌పిడిసిఎల్ పరిధికి చెందిన 78 బృందాల్లో 640 మంది విద్యుత్ సిబ్బంది గురువారం అమలాపురం ప్రాంతానికి బయలుదేరి వెళ్లారు. తుఫాన్ కారణంగా దెబ్బతిన్న విద్యుత్ లైన్లు, స్తంభాలు, ఇతర విద్యుత్ మౌలిక సదుపాయాల మరమ్మతులు చేపట్టి విద్యుత్ సరఫరాను సాధ్యమైనంత త్వరగా పునరుద్ధరించేందుకు ఈ బృందాలు సహకరించనున్నాయి.ఆంధ్రప్రదేశ్‌లోని అనకాపల్లి, విశాఖ పట్నం, విజయనగరం, శ్రీకాకుళం, ఏలూరు, ఎన్‌టిఆర్, గుంటూరు, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో తుఫాన్ ప్రభావంతో తీవ్ర నష్టం వాటిల్లినట్లు చంద్రబాబు నాయుడు వివరించారు. పంటలకు నష్టం కలగడంతో పాటు విద్యుత్ వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిన్నదని, ప్రాథమిక అంచనాల ప్రకారం 16 వేలకు పైగా విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయని, వందలాది గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిజి ఎన్‌పిడిసిఎల్ డైరెక్టర్లు వి .మోహన్ రావు, టి . మధుసూదన్ , సిఇలు అశోక్, సురేందర్, గౌతమ్ రెడ్డి, హన్మకొండ ఎస్‌ఈ సామ్య నాయక్, డి.ఈ లు రహీముల్లా హుసేన్, గణేష్, ఏజెన్సీ నిర్వాహకులు సురేష్ రావు తదితరులు పాల్గొన్నారు.

గ్రాడ్యుయేట్ తప్పకుండా ఓటరుగా నమోదు చేసుకోవాలి



ప్రజాపక్షం/జనగామ టౌన్: డిగ్రీ పూర్తి చేసి 3 సంవత్సరాలు అయిన ప్రతి పట్టభద్రుడు తప్పకుండా గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకోవాలని అడ్వకేట్, డీసీసీ సెక్రటరీ మహ్మద్ జమాల్ షరీఫ్ పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని గిర్నిగడ్డ ఏక్ మినార్ మక్కా మసీదులో నమాజ్ చేసిన అనంతరం ఎన్నికల పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్, నల్గొండ, ఖమ్మం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ప్రతి పట్టభద్రుడు తప్పకుండా ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఓటు మన హక్కు అని, ఒక్క ఓటు విజయాన్ని నిర్ణయిస్తుందన్నారు. నవంబర్ 6వ తేదీలోగా అర్హులైన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇక్బాల్, అబ్దుల్లా, మజ్జు, ఆజం, మన్నా రజి, మజర్, అలీం, అన్సార్, సల్మాన్, తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలి



ప్రజాపక్షం/తరిగొప్పుల: గ్రాడ్యుయేట్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పింగిలి జగన్మోహన్ రెడ్డి యువతకు పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశానుసారం తరిగొప్పులలోని శ్రీరాజరాజేశ్వర స్వామి ఫంక్షన్ హాల్‌లో సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అధికార ప్రతినిధి చిలువేరు లింగం, గ్రామశాఖ అధ్యక్షులు రాజారాం, నాయకులు హరిత సుదర్శన్, సంజీవులు, జుమ్లాల్ నాయక్, ప్రభుదాస్, శ్రీనివాస్, సుధీర్, అంకుశాపూర్ సర్పంచ్ రామబాలరాజు, ఉప సర్పంచ్ కిషన్, తదితరులు పాల్గొన్నారు.

‘ఛలో ఢిల్లీ’కి తరలిన కాంగ్రెస్ శ్రేణులు

ప్రజాపక్షం/జనగామ : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ నాయకత్వంలో నవంబర్ 1న చేపట్టిన ఛలో ఢిల్లీ కార్యక్రమానిని జనగామ నుండి కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. జనగామ జిల్లా పార్టీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి లక్ష్మి నారాయణ నాయక్ జెండా ఊపి బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు లకావత్ దన్వంతి మాట్లాడుతూ న్యూఢిల్లీలోని రాంలీల మైదానంలో నిర్వహించనున్న ఓట్ బచావోదేశ్ బచావో నిరసన కార్యక్రమంలో పాల్గొనేందుకు జనగామ నుండి భారీగా శ్రేణులు వెళ్తున్నారన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమని, ఆ ఓటును బిజెపి హరిస్తుందన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కును అందరు రక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాహుల్‌గాంధీ నాయకత్వంలో పెద్ద ఎత్తున పోరాటం జరుగుతుందని, ఆ



పోరాటంలో పాల్గొనేందుకు జనగామ నుండి సైతం భారీగా శ్రేణులు తరలి వెళ్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మి నారాయణ నాయక్, మున్సిపల్ మాజీ ఛైర్మన్ వేమళ్ల సత్యనారాయణరెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

మహిళా భవన శంకుస్థాపనకు ఆటంకం

జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపాలని మహిళా సంఘాల సభ్యుల వేడుకోలు

ప్రజాపక్షం / వేలేరు : వేలేరు మండలంలోని గుండ్లసాగర్ గ్రామంలో శుక్రవారం గ్రామసర్పంచ్ మానస ఆధ్వర్యంలో మహిళా భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేపట్టగా,గ్రామానికి చెందిన ఓవ్యక్తి ఆస్థలం వివాదాస్పదంగా ఉందంటూ అభ్యంతరం వ్యక్తం చేయడంతో కార్యక్రమం నిలిచిపోయినట్లు తెలిసింది.రాష్ట్ర ప్రభుత్వం గుండ్లసాగర్ గ్రామానికి మహిళా భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకూ మండల ఐకెపి ఎపిఎం అనిత, పిఆర్ఎఇ రూప,మహిళా సంఘం సభ్యులు నిర్మాణ పనుల ప్రారంభానికి చర్యలు చేపట్టారు. ఇందులో బాగంగా శుక్రవారం స్థలంలో ముగ్గు పోసి శంకుస్థాపన నిర్వహించేందకు అధికారులు గ్రామానికి చేరుకున్నారు.అయితే ఆస్థలం వివాదాస్పదంగా ఉందంటూ గ్రామానికి చెందిన ఓవ్యక్తి వ్యక్తం చేయడంతో అధికారులు ముందకు వెల్లలేక పోయినట్లు సమాచారం. ప్రస్తుతం మరోసారి ప్రభుత్వం నిధులు మంజూరు చేసి నిర్మాణానికి చర్యలు చేపట్టిన తరుణంలో మహిళా భవన నిర్మాణం ఆలస్యమయ్యే పరిస్థితి నెలకొంది .మహిళలకు ఉపయోగపడే భవన నిర్మాణానికి ఆటంకాలు ఎదురు కావడంపై గ్రామంలో చర్చజరుగుతోంది.ఈవిషయంపై జిల్లా కలెక్టర్,సంబంధిత ఉన్నత అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని స్థల సమస్యను పరిష్కరించి మహిళా భవన నిర్మాణ పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని మండల అధికారులు,గ్రామస్తులు కోరుతున్నారు.

బిఆర్ఎస్‌కె పట్టభద్రుల మద్దతు

మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి



ప్రజాపక్షం/వెంకటాపూర్ : రాష్ట్రంలో పాలన పూర్తిగా పడకేసిందని, కనీసం కరెంటు, నీళ్లు కూడా సరిగ్గా ఇవ్వలేని పార్టీకి పట్టభద్రులు ఎందుకు ఓటు వేయాలో ఆలోచించాలని మాజీ ఎమ్మెల్యే, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి పిలుపునిచ్చారు.రాబోయే వరంగల్‌ఖమ్మంనల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం వెంకటాపూర్ మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు లింగాల రమణారెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వరంగల్‌నల్గొండ ఖమ్మం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జ్ బడే నాగజ్యోతి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కెసిఆర్ నాయకత్వంలో 24 గంటల ఉచిత విద్యుత్, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ సురక్షిత తాగునీరు అందించి, అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలతో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించామని గుర్తుచేశారు. పట్టభద్రుల సమస్యలపై నిరంతరం పోరాడే సామర్థ్యం ఉన్న విద్యావంతుడు, యువ నాయకుడు ఏనుగుల రాకేష్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి శాసన మండలికి పంపాలని కోరారు. పార్టీ అభ్యర్థి విజయమే లక్ష్యంగా అనుసరించాల్సిన వ్యూహాలు, గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు, పార్టీ శ్రేణులు చేపట్టాల్సిన కార్యాచరణపై ముఖ్య కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ప్రతి కార్యకర్త సమన్వయంతో పని చేస్తూ పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, జిల్లా నాయకులు మల్క రమేష్, కాకులమర్రి ప్రదీప్ రావు, జగదీష్, గై అశోక్, మాజీ సర్పంచులు ఎండి రహీం, చింతిరెడ్డి ప్రసాద్ రెడ్డి, బొజ్జ జగన్మోహన్ రావు, మాజీ ఎంపిటిసి జనగాం రవి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మర్రి ప్రభాకర్‌కు ఎమ్మెల్యే పరామర్శ



ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ 56వ డివిజన్ గోపాలపూర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మర్రి ప్రభాకర్ ఇటీవల చేయికి గాయమై ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా ప్రభాకర్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, కుటుంబ సభ్యులతో మాట్లాడారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రజాప్రతినిధిగా ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి కష్టసుఖాల్లో భాగస్వామిగా నిలవడం తన బాధ్యత అని ఎమ్మెల్యే నాగరాజు అన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ, అవసరమైన సమయంలో వారికి భరోసా కల్పిస్తానని తెలిపారు.

కురుమ సంఘం మండల అధ్యక్షుడిగా ఎన్నికైన మల్లేష్‌కు ఘన సన్మానం



ప్రజాపక్షం/గూడూరు;గూడూరు మండల కురుమ సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన మండల మల్లేష్‌ను గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి మాజీ ఎంపిపి నూనవత్ రమేష్ నాయక్ ఘనంగా సన్మానించారు. ఆయన ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శాలువాతో సత్కరించి మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కురుమ సంఘం మండల అధ్యక్షుడిగా ఎన్నికైన మల్లేష్ సమాజ సేవలో ముందుటూ సంఘం అభివృద్ధికి మరియు ఐక్యతకు మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో పలువురు సర్పంచ్‌లు ఉపసర్పంచ్‌లు సోసైటి డైరెక్టర్లు వార్డు సభ్యులతో పాటు మండల నాయకులు కన్నబోయిన వెంకన్న గుగులోత్ బాలునాయక్ బానోత్ ఈర్య కురుమ సంఘం గ్రామ అధ్యక్షుడు కోరె కుమారస్వామి కత్తి కృష్ణ హెచ్ శివ యాదగిరి దోమ ఉపేందర్ బుర్ర శ్రీనివాస్ ఎండి రహీం అనిల్ గొలి గొపాల్ నూనవత్ శ్రీకాంత్ దోమ సతీష్ బందెల అనిల్ రమేష్ శ్యామ్ పాల్గొన్నారు

బండి యాకయ్యకు టిపిసిసి సభ్యుడు రంజిత్‌రెడ్డి పరామర్శ



ప్రజాపక్షం/నెక్కొండ: నెక్కొండ మండల కాంగ్రెస్ నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు బండి యాకయ్య ఇటీవల అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓ ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స పొందారు. చికిత్స అనంతరం స్వగృహానికి చేరుకున్న ఆయనను నర్సంపేట నియోజకవర్గ టిపిసిసి సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, వర్కింగ్ ప్రెసిడెంట్ కొనిజెటి బిక్షపతి, నెక్కొండ కాంగ్రెస్ కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, వర్కింగ్ ప్రెసిడెంట్ కొణిజేటి బిక్షపతి, నెక్కొండ పిఏసిఎస్ డైరెక్టర్ కేవి సుబ్బారెడ్డి, నెక్కొండ పిఏసిఎస్ మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఓబిసి జిల్లా అధ్యక్షుడు రాచకొండ రఘు, నెక్కొండ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్‌రెడ్డి, బొమ్మెరబోయిన రమేష్, మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతిరెడ్డి, పలుసం నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు .

ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



ప్రజాపక్షం/తాడ్వాయి: అర్హులైన ప్రతి ఒక్కరూ ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తాడ్వాయి మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) తేజ అన్నారు. శుక్రవారం మండలంలోని మేడారం గ్రామ పంచాయతీ పరిధిలో సర్పంచ్ పీరీల భారతివెంకన్న ఆధ్వర్యంలో గ్రామస్థులు, మహిళలతో ఎంపీడీవో తేజ మట్లాడారు గ్రామీణ ప్రాంత ప్రల ఆర్థికాభివృద్ధికి ఉపాధి హామీ పథకం ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. గ్రామంలోని మహిళలు,కూలీలు పెద్ద సంఖ్యలో పనుల్లో పాల్గొని లబ్ధి పొందాలని సూచించారు. సర్పంచ్ పీరీల భారతివెంకన్న మాట్లాడుతూ పంచాయతీ పరిధిలోని అర్హులందరికీ పనులు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ప్రతినిధులు, మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం



ప్రజాపక్షం/టేకుమట్ల: మండలంలోని వెంకట్రావుపల్లి(బి) గ్రామంలో ఇటీవల కరెంట్ షాక్‌తో మరణించిన కసరవేణి కుమార్ దశదినకర్మకు పదవ తరగతి స్నేహితులు హాజరై నివాళులర్పించి ఆ కుటుంబానికి ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పెరుమాండ్ల చంద్రకళ మొగిలి, స్నేహితు లు కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దాసారపు సదానందం, ఆరెపల్లి శ్రీనివాస్, డాక్టర్ సదానందం, ఆరెపల్లి శ్రీనివాస్, డాక్టర్ సదానందం, ఆకుల చేరాలు, నేరెళ్ల కుమార్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

సర్వర్ పాషా మహమ్మద్‌కు డాక్టరేట్..

ప్రజాపక్షం/ములుగు: పట్టుదల, కృషితో ఉన్నత విద్యను అభ్యసించి పరిశోధన రంగంలో ములుగు యువకుడు సర్వర్ పాషా మహమ్మద్ ప్రతిభ చాటారు. చెన్నూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఒప్పంద అధ్యాపకుడిగా పనిచేస్తున్న ఆయన పిహెచ్‌డి పట్టా సాధించారు. పదవ తరగతి వరకు ములుగు జడ్పిహెచ్ ఎస్ బాలుర పాఠశాలలో, ఇంటర్మీడియట్ మహర్షి కళాశాలలో, డిగ్రీ గట్టమ్మ కళాశాలలో పూర్తి చేశారు. రాజనీతిశాస్త్ర విభాగంలో డాక్టర్ సతీష్ కుమార్ పర్యవేక్షణలో తులనాత్మక ఎన్నికల ప్రణాళికలు, ప్రజాస్వామ్య పాలనలో వాటి పాత్ర అనే అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్ సాధించారు. సాధారణ కుటుంబ నేపథ్యం నుండి వచ్చి పట్టుదలతో డాక్టరేట్ సాధించడం పట్ల కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. పలువురు ఆయనకు అభినందనలు తెలిపారు.

ఉద్యోగుల సమస్యలను ముఖ్యమంత్రి, వైద్యారోగ్య శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తా

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



ప్రజాపక్షం/భూపాలపల్లి: జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారానికి 18వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఉద్యోగులు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును కలిసి తమ సమస్యలను వివరిస్తూ వినతి పత్రం అందజేశారు. ఉద్యోగుల వినతిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. వారి న్యాయమైన డిమాండ్లను ముఖ్యమంత్రి, వైద్యారోగ్య శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నో సంవత్సరాలుగా ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే దిశగా చర్యలు తీసుకునేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి జిల్లా అధ్యక్షుడు బడితల రమేష్, ప్రధాన కార్యదర్శి మధు, ఉపాధ్యక్షుడు డాక్టర్ రఘురాం, సలహాదారులు శ్రీనివాస్, ప్రభాకర్, జిల్లా సమన్వయకర్త ప్రవీణ్, డాక్టర్ జగదీష్, ప్రచార బాధ్యుడు రాజు, డాక్టర్ విజయ్, డాక్టర్ బాలకృష్ణ, కృష్ణ వేణి, పార్వతితో పాటు ఏఎన్ఎంలు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



ప్రజాపక్షం/చిట్యాల: తెలంగాణ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు, ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టిఎస్ జేఏసి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు ప్రారంభించారు. ఇందులో భాగంగా శుక్రవారం చిట్యాల మోడల్ స్కూల్‌లో భోజన విరామ సమయంలో ఎంఎస్ జేఏసి స్టీరింగ్ కమిటీ సభ్యుడు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ 010 స్కూళ్ల విలీనం, ప్రమోషన్లు, ఖాళీల భర్తీకి కొత్త నియామకాలు, సిపిఎస్ నిధుల సెటిల్మెంట్, డిఏ బకాయిల చెల్లింపు, టిజిటిలకు సోషనల్ సర్వీస్, హెల్త్‌కార్డుల మంజూరు వంటి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. అలాగే అవర్లీ బేసిన్ ఉపాధ్యాయుల వేతనాలు పెంచడంతో పాటు, ఒకేషనల్ ట్రైనర్లకు కనీస టైమ్ స్కేల్ అమలు చేసి సకాలంలో వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు, ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. సమస్యలు పరిష్కారమయ్యే వరకు జేఏసి ఆధ్వర్యంలో దశలవారీగా నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు.

ఓటరు నమోదుపై బిఆర్ఎస్ నాయకులకు దిశానిర్దేశం



ప్రజాపక్షం/టేకుమట్ల: బిఆర్ఎస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి ఆదేశానుసారం పట్టభద్రుల ఎన్నికల భూపాలపల్లి నియోజకవర్గం ఇన్‌చార్జి రామస్వామి నాయక్ మండలాన్ని సందర్శించారు. మండలంలోని ప్రతి గ్రామంలో పట్టభద్రులను గుర్తించి, వారికి ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్ల రవి గౌడ్, చిట్యాల పిఏసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, మండల ముఖ్య నాయకులు బందెల నరేష్, మాజీ రైస్ పోతనవేణి ఐలయ్య, మారం లింగారెడ్డి, నేరెళ్ల శ్రీనివాస్, పొన్నం చెంద్రయ్య, కొండ్ర ఓదెలు మాట్ల శ్రీనివాస్, కలికోట సర్పంచ్ పిట్టల వీరస్వామి, గువ్వాడి లక్ష్మణ్, ఓదెల రాజ్ కుమార్, దాసరపు శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షులు అక్రమ్, మాస్కుల రాజయ్య, పాల్గొన్నారు.

భారీ ధర్నాకు ఆదివాసీ గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొనాలి



ప్రజాపక్షం/ వాజేడు: ఏజెన్సీ ప్రాంతాల్లో నెలకొన్న భూ సమస్యల పరిష్కారం, ఆదివాసీ హక్కుల పరిరక్షణ, ఏజెన్సీ చట్టాల పటిష్ట అమలు కోసం సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహించనున్నట్లు ఆదివాసి నవనిర్మాణ సేన ములుగు జిల్లా అధ్యక్షుడు ఎట్టి విద్యాసాగర్ తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమానికి ఆదివాసి గిరిజనులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని ఆదివాసి నవనిర్మాణ సేన ఆధ్వర్యంలో రాష్ట్ర సామాజిక మాధ్యమాల ప్రతినిధి పాయం అజయ్‌కుమార్ ఆధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఎజెన్సీ గ్రామాలలో పీసా గ్రామ సభలు తప్పనిసరిగా నిర్వించి గ్రామ సభల ఆమోదం, నిబందనలకు అనుగుణమైన అనుమతులు లేకుండా ఎలాంటి నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేయకూడదని స్పష్టం చేశారు. ఈ పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సామాజిక మాధ్యమాల ప్రతినిధి పాయం అజయ్‌కుమార్, మండల కార్యదర్శి యలం ఆశోక్ పాల్గొన్నారు.

ఢిల్లీ బహిరంగ సభకు బయలుదేరిన కాంగ్రెస్ శ్రేణులు



ప్రజాపక్షం/భూపాలపల్లి : ఢిల్లీలో నిర్వహించనున్న ఓటు బచావో దేశ్ బచావో భారీ బహిరంగ సభకు హాజరయ్యేందుకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల బస్సులకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్, మున్సిపల్ వైర్మన్ బుర్ర కొమురయ్య జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు, దేవన్ ప్రేమ్, రాజేష్, సురేష్, కిషోర్, సురేష్, సుభాష్, అశోక్, నవీన్, ప్రసాద్, రత్నాకర్, కౌన్సిలర్లు, రాజు, సాయి, అఖిల్ మండల ఇస్తారీ, జిల్లా నాయకులు, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

చిట్యాల సిఐకి అంబేద్కర్ చిత్రపటం బహూకరణ



ప్రజాపక్షం/చిట్యాల: జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో సిఐ వై సతీష్‌కుమార్‌కు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని ఎంఎస్‌పి మండల అధ్యక్షుడు దొడ్డ శంకర్ మాదిగ ఆధ్వర్యంలో బహూకరించారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి జిల్లా సీనియర్ నాయకుడు నేరెళ్ల ఓదెలు మాదిగ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతగా, గొప్ప సంఘ సంస్కర్తగా అంబేద్కర్ దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ఆయన జీవిత చరిత్ర, ఆశయాలు, రాజ్యాంగానికి చేసిన సేవలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అంబేద్కర్ చిత్రపటాన్ని తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి జిల్లా సీనియర్ నాయకులు రామచంద్ర మాదిగ, సిపిఐ(ఎంఎల్) జిల్లా కార్యదర్శి మారేపల్లి ముల్లేష్ మాదిగ, ఆరెకొండ రాజయ్య మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

ఇంకుడు గుంతల పనుల పారంభం



ప్రజపక్షం/తాడ్వాయి: తాడ్వాయి మండలం లింగాల గ్రామ పంచాయతీ పరిధిలోని కోడిశాలలో శుక్రవారం పలు నిర్మాణ పనులను పరిశీలించారు . అనంతరం వీబీజీ రామ్‌జీ పథకం కింద మంజూరైన ఇంకుడు గుంతల నిర్మాణ పనులను సర్పంచ్ మొగిలిపెల్లి రవీందర్ ఆధ్వర్యంలో లింగాలలో ముగ్గ పోసి అధికారికంగా ప్రారంభించారు. భూగర్భ జలాల పెంపునకు ఇంకుడు గుంతలు ఎంతో దోహదపడతాయని , ప్రతి ఒక్కరూ వీటీని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మోడెం రజేష, ఫీల్డ్ అసిస్టెంట్ ఓకే ప్రసాద్, వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మంత్రి సీతక్కను కలిసిన కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మగాని



ప్రజాపక్షం/తాడ్వాయి: నార్లపూర్ గ్రమ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన బొమ్మగాని గణేష్ శుక్రవారం ములుగు క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర మంత్రి సీతక్కను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మంత్రిని శాలువాతో సత్కరించి ఆశీర్వాదం తీసుకున్నారు. గ్రామంలోని పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. అనంతరం ఆయన మట్లాడుతూ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తోలెం కృష్ణ, ఉప సర్పంచ్ కట్కూరి భాస్కర్ రెడ్డి, నాయకులు మొక్క దుర్గయ్య, కల్వల సమ్మయ్య, మడకం శోభన్ తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరం ఆలయ హుండీ ఆదాయం రూ.16.60 లక్షలు



ప్రజాపక్షం/కాళేశ్వరం: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం ఆలయంలో శుక్రవారం దేవాదాయ పర్యవేక్షణ అధికారి సత్యనారాయణ ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు నిర్వహించారు.భక్తులు స్వామి వారికి కానుకల రూపంలో సమర్పించిన నాలుగు నెలల 18 రోజులకు గాను రూ.16.60 లక్షల హుండీ ఆదాయం వచ్చింది.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అవధానుల మోహన్ శర్మ,ఈఓ మహేశ్,ఆలయ ధర్మకర్తలు జలవంచ సీతారాం,కుంభం పద్మ,దొడ్డి అశోక్,కాటం సత్యం,మంచి నీళ్ల దుర్గయ్య,యూనియన్ బ్యాంక్ సిబ్బంది,శ్రీ వల్లి సేవా సమితి సభ్యులు,ఆలయ సిబ్బంది,అర్చకులు పాల్గొన్నారు.

రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవండి...



ప్రజాపక్షం/రామాయంపేట: రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలువాలని, యువత స్వచ్ఛందంగా రక్తదానానికి ముందుకు రావాలని మెదక్ జిల్లా ఎస్పి శ్రీనివాస్‌రావు అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని రామాయంపేట పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం తలసేమియా వ్యాధిగ్రస్థులైన పిల్లల కొరకు ఏర్పాటు చేసిన రక్తదాన, ఉచిత వైద్య శిబిరాన్ని తూప్రాన్ డిఎస్పి నరేందర్‌గౌడ్, మెదక్ డిఎస్పి ప్రసన్నకుమార్, సిఐ సైదాతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ యువతీ, యువకులు ఆరోగ్యవంతంగా ఉన్నప్పుడు కనీసం ఏడాదికి రెండు సార్లు రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. ఆపదలో ఉన్న వారికి రక్తం అందించడం ద్వారా అమూల్యమైన ప్రాణాలను నిలబెట్టవచ్చని పేర్కొన్నారు. దీంతో పాటు అవయవదానం చేస్తే ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారిని కాపాడవచ్చన్నారు. ఈసందర్భంగా ఇప్పటి వరకు 57 సార్లు రక్తదానం చేసిన లయన్ జిల్లా కార్యదర్శి డాక్టర్ ఏలేటి రాజశేఖర్‌రెడ్డిని ఎస్పి ప్రశంసించి సన్మానించారు. రాజశేఖర్‌రెడ్డి సేవలను ఆదర్శంగా తీసుకొని మరింత మంది రక్తదానానికి ముందుకు రావాలని సూచించారు. మెదక్ జిల్లాలో ఇప్పటి వరకు విది నిర్వహణలో సంఘ విద్రోహ శక్తుల చేతిలో 14మంది పోలీసులు అమరులయ్యారని వారి కుటుంబాలకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. ప్రస్థుతం సమాజాన్ని డ్రగ్స్, సైబర్ నేరాలు తీవ్రంగా పట్టిపీడిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం రామాయంపేట పోలీసులు నిర్వహించిన బ్యాడ్మింటన్ టోర్నమెంట్ విజేతలకు ఎస్పి బహుమతులు అందజేశారు. టోర్నమెంట్ నిర్వహించిన రామాయంపేట బ్యాడ్మింటన్ అసోసియెషన్ సభ్యులకు ఎస్పి మెమోంట్‌లు ప్రదానం చేసి అభినందించారు. షీటీమ్స్ అవగాహన సైబర్ భద్రతపై కానిస్టేబుల్ ప్రసాద్ రచించిన పాటను ఆవిష్కరించి అభినందించారు. ఈకార్యక్రమంలో ఎస్ఐలు బాలరాజు, రాజేష్, సృజన, చైతన్యరెడ్డి, శివానందం, నరేష్‌లతో పాటు లయన్స్‌క్లబ్ స్నేహబందు సభ్యులు పాల్గొన్నారు.

సబ్ రిజిస్టర్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్యక్రమం



ప్రజాపక్షం/చేర్యాల: భారత ప్రభుత్వ మహిళ విశు అభివృద్ధి శాఖ సూచనలు, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రోగ్రాం 6.0లో భాగంగా శుక్రవారం చేర్యాల మండల కేంద్రంలోని సబ్ రిజిస్టర్ కార్యలయంలో పారివుద్ధ్య పనులు నిర్వహించారు. ఈ సందర్భంగా విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఐదుగురు పారిశుద్ధ్య సిబ్బందిని అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అభిలాష్, మేనేజర్ ప్రభాకర్, సబ్ రిజిస్టర్ మనోహర్, కౌన్సిలర్లు గీలాంజలి, కొమ్ము రాజేశ్వరి, సుప్రజ, సీడిపివో సిబ్బంది, మున్సిపల్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పొన్నాలలో ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌పార్మర్...



ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్: ప్రమాదం జరిగితేనే చర్యలు చేపడుతారనే దోరణిలో విద్యుత్ అధికారులు ఉన్నారని ప్రజలు అనుకుంటున్నారు. సిద్దిపేట అర్బన్ మండలం పోన్నాల గ్రామంలోని రైతు వేదిక పక్కన అత్యంత ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌పార్మర్ చిన్న పిల్లలకు కూడా అందే విధంగా ఉంది. విద్యుత్ ట్రాన్స్‌పార్మర్ చుట్టూ ఎలాంటి సెక్యూరిటీ లేదు. రైతు వేదిక పక్కనే ఉండడంతో అక్కడికి వచ్చే రైతులు, అధికారులు, ప్రజలు, చిన్న పిల్లలు, పశువులకు ప్రమాదశాత్తు ఏమైనా ప్రమాదం జరిగితే ఎట్లా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు చర్యలు చేపట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరుతున్నారు.

100శాతం రాయితీపై పొద్దుతిరుగుడు విత్తనాలు పంపిణీ



ప్రజాపక్షం/కొండపాక : దుద్దెడ రైతు వేదికలో జాతీయ నూనె గింజల ఉత్పత్తి పథకం నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ అండ్ ఆయిల్ సీడ్స్ (NMEOOS) పథకం ద్వారా 100 రాయితీపై పొద్దుతిరుగుడు విత్తనాలను రైతులకు పంపిణీ చేయడం జరుగుతుంది. 100 ఎకరాలకు సరిపడా పొద్దు తిరుగుడు విత్తనాలు KBSH 85 రకం కొండపాక మండల రైతులకు రాయితీపై ఇవ్వడం జరిగింది. ప్రస్తుత ఎల్ నినో పరిస్థితుల దృష్ట్యా రైతులు నూనె గింజలు, పప్పు ధాన్యాలు సాగు పెంపొందించాలన్న ఉద్దేశంతో 100 రాయితీపై పొద్దుతిరుగుడు విత్తనాలను అందివ్వడం జరుగుతుంది. కావున రైతులు అందరూ వరి పంట తగ్గించుకొని నూనె గింజలు మరియు పప్పు ధాన్యాల పంటలు సాగు చేయాలని విజ్ఞప్తి చేయడం జరుగుతుందని, మండల వ్యవసాయ అధికారి శివరామ కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండపాక మండల మార్కెట్ కమిటీ చైర్మన్, ఏఈఓ లు మరియు రైతులు పాల్గొన్నారు.

'చలో ఢిల్లీ'కి తరలి వెల్లిన హుస్నాబాద్ కాంగ్రేస్ నేతలు



ప్రజాపక్షం / హుస్నాబాద్ : ఓటు చోరికి వ్యతిరేకంగా రాహుల్ గాంధీ పిలుపు మేరకు చలో ఢిల్లి కార్యక్రమంలో పాల్గోనేందుకు శుక్రవారం హుస్నాబాద్ పట్టణంను నుండి భారీ సంఖ్యలో కాంగ్రేస్ కార్యకర్తలు తరలివెళ్లారు. ఓటు చోరీ వ్యతిరేకంగా పార్లమెంటు రాహుల్‌గాంధీ ప్రతిపక్ష నేత ఇచ్చిన పిలుపు మేరకు నవంబర్ 1 వ తేదిన ఢిల్లిల్లో నిర్వహించ తలపెట్టిన కార్యక్రమంలో పాల్గోనేందుకు హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో నియోజకవర్గంను నుండి భారీ సంఖ్యంలో ప్రత్యేక బస్సుల్లో ఢిల్లిబయలుదేరి వెల్లారు. ప్రజాసామ్యాపరిరక్షణ ఓటు హక్కు కాపాడటం ఓటు చోరీ వ్యతరేఖంగా గళమెత్తడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గోన్నాయి. ఈ కార్యక్రమంలో పట్టణ ఆధ్యక్షుడు వి వి రమణ ఆధ్వర్యంలో మున్సిపల్ కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ చైర్మెనులు, సర్పంచులు వెళ్లారు.

గ్రామాల అభివృద్ధికి రూ.20 లక్షల ఎంపీ నిధులు



ప్రజాపక్షం/గజ్వేల్ : మైలారం, నాచారం గ్రామాల అభివృద్ధికి ఎంపీ నిధుల ద్వారా రూ.20 లక్షలను మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు మంజూరీ చేశారు. ఈ మేరకు ఆయన శుక్రవారం మంజూరి ప్రొసీడింగ్స్ అందజేయగా, బీజేపీ వర్గల్ మండల అధ్యక్షులు బొల్లిపల్లి తిరుపతి రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. అయితే మైలారం గ్రామానికి రూ.10 లక్షలతో సీసీ రోడ్డు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు, నాచారం గ్రామానికి రూ.10 లక్షలతో బీటీ కోనేరు రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించడం గ్రామాల అభివృద్ధికి దోహదపడుతుందని ఆయన స్పష్టం చేశారు. గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రజల అవసరాలను గుర్తించి నిధులు కేటాయించిన ఎంపీకి మైలారం, నాచారం గ్రామాల ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తిరుపతిరెడ్డి అన్నారు. భవిష్యత్తులో గ్రామాల అభివృద్ధికి ఎంపీ సహకారం కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మైలారం, నాచారం సర్పంచ్ మల్లేశం, ఈసూరి సారిక యాదగిరి, డాక్టర్ ఆంజనేయులు, బండ్ల రవి, లింగ స్వామి, వినయ్, సర్రా రవి, రమేష్, సంఘం శ్రీనివాస్, ఎర్రవాడ ప్రవీణ్, నర్సింలు, గణేష్, నర్సింలు, శ్రీనివాస్ ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్‌అండ్‌ఆర్ కాలనీ ప్లాట్లకు ఎల్ఆర్ఎస్ ఛార్జీల మినహాయింపు



ప్రజాపక్షం/గజ్వేల్ : మల్లన్నసాగర్ ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోయి. పునరావాసంలో భాగంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్‌అండ్‌ఆర్ కాలనీల్లో ప్లాట్లు పొందిన అర్హులైన నిర్వాసిత కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ఊరట కల్పించింది. ఆయా ప్లాట్లకు లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం కింద చెల్లించాల్సిన రుసుముల నుంచి మినహాయింపు కల్పిస్తూ మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 26న జారీ చేసిన మెమో నంబర్ 9022/పి ఎల్ జి.III/2026 ప్రకారం, ప్రభుత్వ పునరావాస ప్రక్రియలో భాగంగా ప్లాట్లు పొందిన అసలు అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే ఈ మినహాయింపు వర్తిస్తుంది. దీంతో అర్హులైన నిర్వాసిత కుటుంబాలు ఎల్ఆర్ఎస్ రుసుముల చెల్లింపు భారం నుంచి ఉపశమనం పొందనున్నాయి. ఇళ్ల నిర్మాణానికి అవసరమైన అనుమతుల ప్రక్రియలోనూ ఈ నిర్ణయం ప్రయోజనకరంగా ఉండనుంది. ప్రాజెక్టు కోసం భూములు కోల్పోయి పునరావాస కాలనీల్లో నివసిస్తున్న వారికి ఈ నిర్ణయం ఆర్థికంగా కొంత ఊరటనివ్వనుంది. ముఖ్యంగా ఇళ్ల నిర్మాణానికి ముందుగా ప్లాట్ల క్రమబద్ధీకరణ రుసుముల భారం తగ్గడంతో, అర్హులైన కుటుంబాలకు నిర్మాణ అనుమతుల ప్రక్రియలో వెసులుబాటు కలగనుంది. అయితే, మినహాయింపు వర్తించే అర్హతలను సంబంధిత ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం నిర్ధారించుకోవాల్సి ఉంటుంది. ఈ మినహాయింపు కల్పించిన సీఎం రేవంత్‌రెడ్డికి, నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి సహకరించిన సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూంకుంట అంజిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

నిరుద్యోగ యువతకు ఉచిత నైపుణ్య శిక్షణ

ప్రజాపక్షం/నిజాంపేట్: మెదక్ జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నేషనల్ అకాడమీ ఆఫ్ కన్ట్రక్షన్ ఆధ్వర్యంలో సంగారెడ్డిలో ఉచిత నైపుణ్య శిక్షణ అందిస్తున్నట్లు రామకృష్ణ చారి తెలిపారు. గ్రామీణ ప్రాంతాల యువతకు నిర్మాణ రంగంతో పాటు వివిధ వృత్తుల్లో శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. జేసీబీ డ్రైవింగ్, ప్లంబింగ్, తాపీ మేస్త్రీ, ఎలక్ట్రికల్, టూవీలర్ మెకానిక్ తదితర కోర్సుల్లో ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన యువతీ యువకులు సంగారెడ్డిలోని నేషనల్ అకాడమీ ఆఫ్ కన్ట్రక్షన్‌లో ఆన్‌లైన్ బుకింగ్ చేసుకుని శిక్షణ పొందాలని సూచించారు. మరిన్ని వివరాలకు (9966057942) నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

ప్రమాదవశాత్తూ నీట మునిగి వ్యక్తి మృతి



ప్రజాపక్షం/పాపన్నపేట : ప్రమాదవశాత్తూ నీట మునిగి ఓ వ్యక్తి మృతిచెందిన చెందిన సంఘటన ఏడుపాయల చెక్ డ్యాంలో శుక్రవారం చోటు చేసుకుంది. ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం వివరాలు పాపన్నపేట గ్రామానికి చెందిన ఆకుల క్రిష్ణ (30) కూలీ పనులు చేస్తూ జీవితం గడుపుతున్నాడు. గురువారం రాత్రి సమయంలో ఏడుపాయల వద్ద ఉన్న తన తల్లి అంజమ్మ వద్దకు వెళ్లాడు. శుక్రవారం ఉదయం స్నానం చేసేందుకు ఏడుపాయల చెక్ డ్యాం వద్దకు వెళ్లి చెక్ డ్యాంలో స్నానం చేస్తుండగా ప్రమాదవశాత్తూ నీటిలో మునిగి గల్లంతయ్యాడు. అక్కడే ఉన్న స్థానికులు గమనించి కుటుంబీకులకు, పోలీసులకు సమాచారం అందించగా వారు అక్కడికి చేరుకుని గజ ఈతగాళ్ల సాయంతో గాలించింగ క్రిష్ణ మృతదేహం లభ్యమైంది. మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించి మృతుడి తల్లి అంజమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

మున్సిపల్ పాలక వర్గం చొరవతో పట్టణంలో కోతుల పట్టివేత



ప్రజాపక్షం / హుస్నాబాద్ : హుస్నాబాద్ పట్టణంలో రోజు రోజుకు పెరిగిపోతున్న కోతుల ఆగాదాలను తట్టులేక హుస్నాబాద్ మున్సిపల్ పాలక వర్గం ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపల్ చైర్పెర్సన్ దండి లక్ష్మి ,11 వార్డు కౌన్సిలరు పూదరి వరప్రసాదు మున్సిపల్ ఆధికారుల సమన్వయతో కోతుల పట్టె నిపుణులతో బోన్లు ఏర్పాటు చేసి కొన్నింటిని మాత్రమే బందీంచారు. గత వారంలో 11 వార్డులో కోతులు స్కూల్ విద్యార్థులపై మహిళలపై దాడి చేసి ఇంట్లో ప్రవేశించి నానా భీవత్సం చేసి పలుపురిని గాయ పరిచాయి. ఈ నేపాధ్యంలో పట్టణంలోని అనేక వార్డుల్లో రోజు రోజు కు వాటి సంఖ్య పెరగడంతో రోడ్లపై పైరవిహరం చేస్తు బాటసారులకు చుక్కలు చూపిస్తున్నయని వాటి నియంత్రణ కోసం ప్రత్యేక కార్యచరణం చేపట్టినట్లు మున్సిపల్ చైరెపర్సన్ దండి లక్ష్మి, కౌన్సిలర్లు పూదరి వరప్రసాదు ఆన్నారు. కోతులను పట్టు కోవడం చాల ఖర్చుతో కూడుకున్న పని ఆయినప్పటికిని పట్టణ ప్రజల ఇబ్బందుల ను దృష్టిలో పెట్టుకుని కోతుల పట్టించే కార్యక్రమంను తీసుకునట్లు వారు తెలిపారు. హుస్నాబాద్ పట్టణంలోనే దాదాపు వేయ్యి కోతులు ఉన్నట్లు వాటిని ఆంచెలంచేలుగా పట్టి దూర ప్రాంతాలకు తరలిస్తున్న వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలరు సంపత్, సరోజన, మున్సిపల్ ఎస్ ఐ బాల్ ఎల్లం, రవికుమార్, తదితరులు పాల్గోన్నారు.

విద్యార్థులకు ఏఖరూప దుస్తుల పంపిణీ

ప్రజాపక్షం/నిజాంపేట : నిజాంపేట మండలంలోని నస్కల్ గ్రామ ఎంపీపీఎస్ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాల యూనిఫాంలను పంపిణీ చేశారు. సర్పంచ్ నాతి అంజమ్మ లక్ష్మాగౌడ్, ప్రధానోపాధ్యాయులు సాగరిక, శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యాతోపాటు అల్పాహారం, మధ్యాహ్న భోజనం, యూనిఫామ్‌ల పంపిణీ ద్వారా విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామకార్యదర్శి మమత, ఉప సర్పంచ్ దేవరాజ్, వార్డు సభ్యులు, మైనార్టీ రాజు, దేవరాజు, నర్సింలు, హరీష్, ఆర్ నరేష్, ఎరుకల రాజు, నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నవీన్ ను పరామర్శించిన మాజీ డిప్యూటీ స్పీకర్



ప్రజాపక్షం/మెదక్ : అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కోల్పుల నవీన్ ను మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి పరామర్శించారు. మెదక్ పట్టణంలోని సాయి చంద్ర నర్సింగ్ హోమ్ హాస్పిటల్‌లో హెర్నియా సమస్యతో చికిత్స పొందుతున్న నవీన్ ఆరోగ్య పరిస్థితిని 27వ వార్డు బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి కసాపురం కిరణ్ ద్వారా తెలుసుకున్న ఆమె ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. నవీన్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోవడంతో పాటు కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. ఆధైర్యపడవద్దని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మెరుగైన వైద్యం అందించి త్వరగా కోలుకునేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ఆమె వెంట మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, కౌన్సిలర్ ఆంజనేయులు, ఏవీఎసి మాజీ చైర్మన్ గంగా నరేందర్, నాయకులు లింగారెడ్డి, షాకీర్, లడ్డు తదితరులు ఉన్నారు.

విద్యార్థినుల పట్ల ఉపాధ్యాయుడి అసభ్య ప్రవర్తన ?

ప్రజాపక్షం/వెల్దుర్తి : మెదక్ జిల్లా వెల్దుర్తి మండలంలోని ఓ ప్రభుత్వ పాఠశాలలో రెండో తరగతి చదువుతున్న విద్యార్థినుల పట్ల ఓ ఉపాధ్యాయుడు అసభ్యంగా ప్రవర్తించాడని తల్లిదండ్రులు ఆరోపించారు. ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన తల్లిదండ్రులు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ ఆరోపణలపై శుక్రవారం కాంప్లెక్స్ హెచ్ఎం ఆధ్వర్యంలో పాఠశాలలో విచారణ చేపట్టారు. విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు, తోటి ఉపాధ్యాయులను విచారించిన అనంతరం సదరు ఉపాధ్యాయుడిని పాఠశాల నుంచి సరెండర్ చేయాలని మండల విద్యాధికారికి లిఖితపూర్వకంగా నివేదించారు. ఉపాధ్యాయుడిపై తదుపరి చర్యల నిమిత్తం జిల్లా విద్యాధికారికి కూడా సమాచారం అందించినట్లు కాంప్లెక్స్ హెచ్ఎం తెలిపారు. జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు తదుపరి చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. చిన్నారుల పట్ల ఇలాంటి ఆరోపణలు వెలుగులోకి రావడంతో తల్లిదండ్రుల్లో ఆందోళన నెలకొంది. విద్యార్థినులకు న్యాయం జరిగేలా అధికారులు సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

''మద్దూరును కరువు మండలంగా ప్రకటించే వరకూ పోరాటం!''



ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట: ఒకవైపు ఎల్ నినో ప్రభావం.. మరోవైపు వర్షాభావ పరిస్థితులు.. ఇంకోవైపు వ్యవసాయ సంక్షోభం.. వెరసి మద్దూరు మండల రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా ప్రభుత్వం మాత్రం చీమకుట్టినట్లయినా లేదని మద్దూరు మండల సర్పంచ్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. తీవ్ర వర్షాభావం, పంట దిగుబడి, సాగు, త్రాగునీటి కష్టాలను ఎదుర్కొన్న మద్దూరు మండల రైతుల, ప్రజలను దుస్థితిని దృష్టిలో పెట్టుకొని సిద్దిపేట జిల్లాలోని మద్దూరును మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని మద్దూరు మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు శనిగరం సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మద్దూరు మండల పరిషత్ కార్యాలయంలో మద్దూరు ఎంపిడివో సిఎచ్ శ్రీనివాస్ ఆద్వర్యంలో ప్రత్యేక అధికారి సమక్షంలో ఏర్పాటు చేసిన మండల సమావేశం, సర్పంచ్ల నిరసనతో వేడెక్కింది. సమావేశానికి హాజరైన సర్పంచ్లు సభ ప్రారంభంలోనే అధికారులతో వాగ్వాదానికి దిగారు. మండల సభను బహిష్కరిచి సర్పంచ్లు ఎంపిడివో కార్యలయం ఎదుట బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. సర్పంచ్ల ఆందోళనతో స్పందించిన ప్రత్యేక అధికారి, ఎంపిడివో, తహశీల్దారులు నిరసన స్థలానికి చేరుకుని వారిని శాంతింపజేసేందుకు ప్రయత్నించారు. అయినప్పటికీ సర్పంచులు వెనక్కి తగ్గలేదు. ఈ సందర్భంగా మద్దూరు పోలీసులు రంగ ప్రవేశం సేసి నిరసన తెలుపుతున్న సర్పంచ్లను అదుపులోకి తీసుకుని తరువాత వదిలి పెట్టారు. ఈ సందర్భంగా నర్సాయిపల్లి సర్పంచ్, మద్దూరు మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు శనిగరం సత్యనారాయణ, మద్దూరు మండల కేంద్ర సర్పంచ్ దామర మల్లేశం, లద్నూర్ గ్రామ కాసర్ల రేనుక, మర్మములు గ్రామ సుందరగిరి సత్యనారాయణ, రేబర్తి గ్రామం నీరటి శ్రీనివాస్, సలాకపూర్ గడిపే మౌనికలు ప్రత్యేక అధికారికి మద్దూరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని వినతిపత్రం అందించి, అనంతరం మాట్లాడుతూ, కరువు పరిస్థితులు కళ్లముందు కనిపిస్తున్నా, మద్దూరును కరువు మండలంగా ప్రకటించకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. కరువు మండలంగా ప్రకటించేంత వరకు అధికారిక కార్యక్రమాలకు దూరంగా ఉంటామని సర్పంచులు ప్రకటన చేశారు. వివిధ అంశాలను దృష్టిలో పెట్టుకుని ఈ నిరసన కార్యక్రమంలో నర్సాయిపల్లి సర్పంచ్, మద్దూరు మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు శనిగరం సత్యనారాయణ, మద్దూరు మండల కేంద్ర సర్పంచ్ దామర మల్లేశం, లద్నూర్ గ్రామ కాసర్ల రేనుక, మర్మములు గ్రామ సుందరగిరి సత్యనారాయణ, రేబర్తి గ్రామం నీరటి శ్రీనివాస్, సలాకపూర్ గడిపే మౌనిక ఉన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన యుపిఎస్పి శిక్షణ బృందం..



ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్: సిద్దిపేట అర్బన్ మండలంలోని మిట్టపల్లి గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులను,అమలవుతున్న ప్రభుత్వ పథకాల తీరును క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసేందుకు యుపిఎస్సికి ఎంపికై శిక్షణ పొందుతున్న సివిల్ సర్వెంట్ల బృందం శుక్రవారం మిట్టపల్లి గ్రామ పంచాయతీని సందర్శించింది. గ్రామ సర్పంచ్ చింతల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో బృందానికి ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టిన వివిధ అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను బృందం క్షుణ్ణంగా పరిశీలించారు. గ్రామ నర్సరీ,పల్లె ప్రకృతి వనం, తడిపోడి చెత్త వేరు చేసే సెగ్రిగేషన్ షెడ్,సామూహిక గొర్రెల హాస్టల్,సామూహిక పశువుల హాస్టల్‌ను సందర్శించి వాటి నిర్వహణ,వినియోగంపై వివరాలు తెలుసుకున్నారు. అలాగే వివిజి రామ్ జీ పథకం కింద చేపడుతున్న పనులను పరిశీలించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రం,యూత్ సెంటర్, గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి గ్రామంలో ప్రజలకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు,అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్థాయిలో ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేసేందుకు చేపడుతున్న చర్యలను పరిశీలించారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు,స్థానిక పాలన,ప్రజలకు అందిస్తున్న సేవలపై శిక్షణ సివిల్ సర్వెంట్లు తెలుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వాణికిషన్,పంచాయతీ కార్యదర్శి కుమార్,వార్డు సభ్యులు,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

ఆలయ భూముల కబ్జాపై విచారణ జరిపించాలి

* సిఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేసిన శ్రీనివాస సేవా సమితి, దేవాలయ ఆస్తుల పరిరక్షణ సమితి నేతలు జిల్లా శ్రీనివాస్, మల్లేశం

ప్రజాపక్షం/ సిద్దిపేట : సిద్దిపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి కేటాయించిన ఉద్యాన వన స్థలం అన్యాక్రాంతమైందని శ్రీనివాస సేవా సమితి అధ్యక్షుడు జిల్లా శ్రీనివాస్, దేవాలయ ఆస్తుల పరిరక్షణ సమితి నాయకుడు ఉడుత మల్లేశం యాదవ్ ఆరోపించారు. ఆలయ భూముల పరిరక్షణకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని, ఈ వ్యవహారంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమగ్ర విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు. శుక్రవారం సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. గతంలో బ్లాక్ ఆఫీస్ సమీపంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం పేరుతో ఐదు ఎకరాల భూమిని కేటాయించినట్లు తెలిపారు. అప్పటి ఎమ్మెల్యే మదన్‌మోహన్ సూచనల మేరకు, అప్పటి ఆర్డీవో వెంకట నరసయ్య ఐదు ఎకరాల అసైన్డ్ భూమిని ఆలయానికి కేటాయించినట్లు పేర్కొన్నారు. అయితే, సిద్దిపేట ప్రజలు, భక్తులు, దాతల సహకారంతోనే వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం జరిగిందని వారు గుర్తుచేశారు. ఆలయం పేరుతో కేటాయించిన ఐదు ఎకరాల భూమి కేవలం ఒక సంవత్సరం మాత్రమే ఆలయం పేరు మీద కొనసాగిందని, అనంతరం ఆ భూమిని వ్యక్తిగతంగా తమ కుమారుల పేర్లకు మార్చుకున్నారని ఆరోపించారు. చివరకు ఆలయానికి కేవలం ఒక ఎకరం భూమి మాత్రమే మిగిల్చారని ఆవేదన వ్యక్తం చేశారు.ఆలయానికి కేటాయించిన భూమికి సంబంధించిన పత్రాలు ఎలా వచ్చాయి? అసైన్డ్ భూమిని ఏ నిబంధనల ప్రకారం రిజిస్ట్రేషన్ చేశారు? ఐదు ఎకరాల భూమి నుంచి నాలుగు ఎకరాలు ఏ విధంగా చేతులు మారాయి? అనే అంశాలపై సమగ్ర విచారణ జరిపించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. భూమి ఐదలాయింపునకు సంబంధించిన రికార్డులను పరిశీలించి, వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు.దేవాలయాలకు చెందిన భూములు, ఆస్తులు అన్యాక్రాంతమవుతున్నా ప్రశ్నించకుండా మౌనంగా ఉండటం సరికాదని అన్నారు. ఆలయ ఆస్తులను కాపాడలేని వారికి రాజకీయాల్లో పోటీ చేసే అర్హత లేదని వ్యాఖ్యానించారు. దేవాలయ భూములు, ఆస్తుల పరిరక్షణ కోసం సిద్దిపేటకు చెందిన అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు, భక్తులు తమకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో దేవాలయ ఆస్తుల పరిరక్షణ సమితి నాయకులు సత్యం, వేణుతో పాటు పలువురు పాల్గొన్నారు.

రైతులకు మోదీ ప్రభుత్వం భరోసా

ప్రజాపక్షం/ హత్నూర : సంగారెడ్డి జిల్లా హత్నూర మండల్ బిజేపి సోషల్ మీడియా కో ఆర్డినేటర్ మహంకాళి సుదాకర్ పిఎం కిసాన్, 24 న విడత నిధులను రైతులకు మోదీ ప్రభుత్వం భరోసా కల్పిస్తూ విడుదల చేసిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోధీ 9.34 కోట్ల మంది రైతులకు రూ. 18.680 కోట్ల పెట్టుబడి సహాయాన్ని అందించే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా దేశ వ్యాప్తంగా అర్హులైన రైతులకు ఆర్థిక సహాయాన్ని అందిస్తోందని కొనియాడారు. పారదర్శకతకు ప్రాదాన్యత ఇస్తూ ప్రత్యక్ష నగదు బలి విదానం ద్వారా నిధులు నేరుగా రైతుల ఖాతాల్లో జమ అవుతున్నాయని తెలిపారు. రైతుల ఆదాయం పెంపు వ్యవసాయ అభివృద్ధి గ్రామీణ ఆర్థిక బలోపేతానికి కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

ఆస్తి పన్ను లెక్కింపుపై అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన



ప్రజాపక్షం/మనోహరాబాద్ : మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ ఆదేశాల మేరకు మనోహరాబాద్ మండలంలోని చెట్లగౌరారం, రంగాయపల్లి గ్రామాల్లో ఉన్న ఎమ్మెస్ అగర్వాల్ ఫౌండరీస్ కంపెనీకి సంబంధించిన నిర్మాణాల ఆస్తి పన్ను అసెస్మెంట్ ప్రక్రియను అధికారులు చేపట్టారు. గ్రామ పంచాయతీలకు కంపెనీ చెల్లించాల్సిన ఆస్తి పన్నును పెంచే క్రమంలో, ఇప్పటివరకు అసెస్మెంట్ పరిధిలోకి రాని నిర్మాణాలను గుర్తించి నూతన అసెస్మెంట్‌తో పాటు ఇప్పటికే అసెస్మెంట్ చేసిన నిర్మాణాలకు రీఅసెస్మెంట్ నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో రెవెన్యూ డివిజనల్ అధికారి, డివిజనల్ పంచాయతీ అధికారి శుక్రవారం సంబంధిత గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి అసెస్మెంట్ ప్రక్రియను పరిశీలించారు. నిర్మాణాల వివరాలను పరిశీలించడంతో పాటు అసెస్మెంట్ నిర్వహణలో పాటించాల్సిన విధివిధానాలపై గ్రామ పంచాయతీ కార్యదర్శులకు తగిన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. అసెస్మెంట్‌కు సంబంధించిన పూర్తి వివరాలను త్వరలో గ్రామసభలో, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులతో చర్చించి తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న అసెస్మెంట్ ప్రక్రియపై ప్రజలు ఎలాంటి అపోహలకు గురికావద్దని, వాస్తవాలు తెలుసుకోకుండా అసత్య ప్రచారాలు చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల కార్యదర్శులు బండి రమేష్, సీహెచ్ నవీన్, కే.సంతోష్, శ్రీనివాస్, భరత్ లతో పాటు గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిభిరం



ప్రజాపక్షం/ హత్నూర : హత్నూర మండలంలోని నస్తీపూర్ గ్రామంలో శుక్రవారం స్థానిక గ్రామ పంచాయతీ ఆవరణలో ఎం.ఎస్.మెడికల్ కళాశాల ఆద్వర్యంలో ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు. ఈ వైద్య శిభిరంలో గ్రామానికి చెందిన 75 మందికి ఉచిత వైద్య పరీక్షలు ,బిపి, షుగర్, వంటి పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులు ,ట్యాబెట్లు ,సీరప్,లు అందించేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో ఎంఎస్ ఆర్ మెడికల్ కళాశాల వైద్యులు జనరల్ సర్జన్ జనరల్ మెడిసిన్‌లతో పాటు కాళ్ల ఎముకల విభాగాలకు సంబందించిన వైద్యులు వారి సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్,, ప్రమీల ,సాయిలు ,ఉప సర్పంచ్ మహేంధర్, వైద్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ మండల కమిటీని ప్రకటించిన ఎమ్మెల్యే

ప్రజాపక్షం/రాయపర్తిః కాంగ్రెస్ పార్టీ నూతన మండల కమిటీని పాలకుర్తి ఎంఎల్ఏ మామిడాల యశస్విని రెడ్డి శుక్రవారం ప్రకటించారు. పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నూతన కమిటీని ప్రకటించి సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పార్టీ ఆశయాలు నూతన కమిటీ సభ్యులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఈదుల కంటి రవీందర్ రెడ్డి, ఎస్సి సెల్ అధ్యక్షుడిగా కందికట్ల యాకయ్య, బిసి సెల్ అధ్యక్షుడిగా చెవ్వ కాశీనాథం,



మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా ఎండి అప్రోజ్, కిసాన్ సెల్ అధ్యక్షుడిగా ఖమ్మం సోమన్న, ఎస్టి సెల్ అధ్యక్షుడిగా మునావత్ కిషన్ నాయక్, మహిళా విభాగం అధ్యక్షురాలిగా కౌడగాని ఉమా, ఉపాధ్యక్షులుగా గిరిగాని రాజు, మచ్చ నీలయ్య, గారే చిన్న సాయిలు, ప్రధాన కార్యదర్శులుగా కుందూరు జైపాల్‌రెడ్డి, జక్కుల సారంగం, సన్నూరి మహిబా, గుగులోతు యాకుబ్, కార్యదర్శులుగా మద్దెల వెంకటేష్, ఎం సరిత, ఎండి అబ్దుల్, పాశం నరోత్తంరెడ్డి, మంద యాకన్న, చిన్నపాక వెంకటస్వామి నియమితులయ్యారు. ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా కుందూరు వెంకట్‌రెడ్డి, చిలువేరు స్వరూప, బద్దం గంగ లక్ష్మి, ఎండి మోహినుద్దీన్, అబ్బ రబోయిన సారంగం, మునావత్ సీతారాం, గౌరారపు దేవేందర్‌లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్యా నాయక్, మాచర్ల ప్రభాకర్, రెంటాల గోవర్ధన్ రెడ్డి, ముద్రబోయిన వెంకటేశ్వర్లు, పెండ్లి మహేందర్ రెడ్డి, రాయిని యాకన్న, పెద్దగాని నాగరాజ్, రామా నాయక్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల అక్రమాలపై కఠిన చర్యలు తీసుకుంటాం

ప్రజాపక్షం/చేర్యాల : చేర్యల మండలంలోని ముస్త్యాల గ్రామ పరిధిలోని 1197 సర్వే నెంబర్‌లో గల ప్రభుత్వ భూమిని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కే.హైమావతి శుక్రవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. గతంలో ఉన్న ప్రభుత్వ భూమి ప్రభుత్వ, ఇతర భూముల వివరాలను పాత రికార్డులతో సరిపోల్చి, ప్రస్తుత ప్రభుత్వ భూమి ఎంత ఉందో పూర్తి స్థాయిలో సర్వే చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సర్వే అనంతరం ప్రభుత్వ భూమికి హద్దులు నిర్ణయించి వెంటనే ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని తమశీల్దార్‌ను ఆదేశించారు.

నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలి

ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ : ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలనిజగిత్యాల ట్రాఫిక్ ఎస్సై మల్లేశం పేర్కొన్నారు.జగిత్యాల పట్టణంలోని ఓల్డ్ బస్టాండ్ చౌరస్తా వద్ద విద్యార్థులకు ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దరూర్ లోని మౌంట్ కార్మెల్ స్కూల్ విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు.రోడ్డు భద్ర త, ట్రాఫిక్ నిబంధనలు, ప్రమాదాల నివారణపై విద్యార్థులకు వివరించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ చిన్నారులకు ట్రాఫిక్ ని యమాలపై అవగాహన కల్పించడమే కా ర్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నా రు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు, మౌంట్ కార్మెల్ పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ధర్మపురి విద్యార్థులు ఎంపిక

ప్రజాపక్షం/ధర్మపురి : ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ అథ్లెటిక్స్ పోటీల్లో ధర్మపురి మండల పరిషత్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. పాఠశాలలో పదో తరగతి చదువుతున్న ముసుకు విశాల్ జావెలిన్ త్రో విభాగంలో ద్వితీయ బహుమతి సాధించగా,పల్లపు ర మ్య డిస్కస్ త్రో విభాగంలో ద్వితీయ బహుమతి సాధించింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొలిచాల శ్రీనివాస్, ఫిజికల్ డైరెక్టర్ అటుకుల స్వప్న తో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులను అభిన ందించి, రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ ప్రతిభ క నబరిచి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

ఎన్‌రోల్‌మెంట్‌లో వరంగల్ తూర్పు ముందంజ అభినందనీయం

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ఃఃః